ఘనంగా వాల్మీకి జయంతి

వాల్మీకి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్ హన్మంతు, నగర మేయర్ నీతూకిరణ్, అధికారులు

కంఠేశ్వర్/ వినాయక్‌నగర్/ నందిపేట్, అక్టోబర్ 17: మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను జిల్లాలో గురువారం ఘనంగా నిర్వహించారు. జిల్లా బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో అధికారికంగా నిర్వహించిన వేడుకలకు కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు అధ్యక్షత వహించగా, నగర మేయర్ దండు నీతూకిరణ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ మహోన్నతమైన రామాయణ గ్రంథాన్ని అందించిన మహాకవి వాల్మీకిని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాల్సిన అవసరముందన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అంకిత్, జిల్లా బీసీ సంక్షేమాధికారి రమేశ్, నర్సయ్య, డీఎంహెచ్‌వో రాజశ్రీ, వాల్మీకి సంఘం అధ్యక్షుడు నరేశ్, బీసీ సంఘాల నాయకులు బూస ఆంజనేయులు, రవీందర్ పాల్గొన్నారు.నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ ఆదేశాల మేరకు కమిషనరేట్‌లో వాల్మీకి జయంతి నిర్వహించారు. అదనపు డీసీపీలు కోటేశ్వర రావు, బస్వారెడ్డి, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. నగరంలో బీజేపీ కార్యాలయంలోఆ పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నందిపేట్ మండలంలోని మల్లారం లక్ష్మీ నర్సింహస్వామి ఆలయంలో మండల వాల్మీకి బోయల ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి నిర్వహించారు. అన్నదానం చేశారు. కార్యక్రమంలో వాల్మీకి బోయల సంఘం మండల అధ్యక్షుడు మల్లికార్జున్, మేశ్రీ, రవికుమార్, నర్సింహులు పాల్గొన్నారు. పొ తంగల్ మండలంలోని హంగర్గ గ్రామంలో వాల్మీకి జయంతిని గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

చెక్కతో చేసిన బొమ్మలు, వస్తువులను కొనుగోలు చేస్తున్న మహిళలు

స్టాల్‌లో విక్రయిస్తున్న ఖాదీ వస్త్రాలు

ఆకట్టుకుంటున్న హస్తకళా ప్రదర్శన

అందుబాటులో ధరలు..నాణ్యమైన వస్త్రాలు, వస్తువులు

చేనేత హస్తకళా ప్రదర్శన నగరంలోని ప్రగతినగర్ మున్నూరుకాపు ఫంక్షన్‌హాలులో ప్రారంభమైంది. అద్భుతమైన చేనేత వస్త్రాలు అందుబాటులో ఉన్నాయి. సిల్క్స్, కాటన్ చేనేత వస్త్రాలు, బొమ్మలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. అతి తక్కువ ధరల్లో నాణ్యమైన వస్త్రాలు లభిస్తున్నాయి. జిల్లాలోని వివిధ గ్రామాల ప్రజలు వచ్చి కొనుగోలు చేస్తున్నారు.
–ఖలీల్‌వాడి, అక్టోబర్ 17

ఖాదీ డ్రెస్‌ను కొనుగోలు చేస్తున్న మహిళలు

తక్కువ ధరకే షర్ట్స్

నిజామాబాద్‌లో చేనేత వస్త్రాలు ఉన్నాయని తెలిసి చూద్దామని వచ్చాను. తక్కువ ధరకే నాణ్యమైన షర్ట్ కొనుగోలు చేశాను. ఏ వస్తువు అయినా తక్కువ ధరలో లభిస్తున్నాయి. చాలా ఐటంలు అందుబాటులో ఉన్నాయి.
- వెంకటేశ్వర్లు, ముదక్‌పల్లి

చాలా వెరైటీస్ ఉన్నాయి..

ఇక్కడ చాలా వెరైటీస్ ఉన్నాయి. అన్నీ బాగున్నాయి. రకరకల బొమ్మలు, వస్తువులు అందుబాటులో ఉన్నాయి. చీరలు, డ్రెస్ మెటీరియల్స్ చాలా వెరైటీస్ ఉన్నాయి. పట్టు, ఫ్యాన్సీ చీరలు తక్కువ ధరలకే లభిస్తున్నాయి.
- జయంతి, నిజామాబాద్

రద్దీ ఉంటోంది

చీరలు వివిధ రంగుల్లో చాలా వెరైటీస్ అందుబాటులో ఉన్నాయి. మా స్టాల్‌కు రోజూ చాలా మంది వస్తున్నారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఎక్కువ రద్దీ ఉంటోంది. మంచి ఆదరణ లభిస్తోంది. ఆనందంగా ఉంది.
- వెంకటేశ్వర్లు, చీరల స్టాల్స్ నిర్వాహకుడు

సంక్షిప్తంగా..

- **ఐద్వా జిల్లా కమిటీ ఎన్నిక-** ఖలీల్‌వాడి, అక్టోబర్ 17: ఐద్వా 4వ మహాసభల సందర్భంగా నూతన జిల్లా కమిటీని గురువారం ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా కటారి లావణ్య, ఎస్‌కె.రజియా, ఎస్.వనజ, ఎస్‌కె.హసీనా, సాయమ్మ, విజయలక్ష్మి, మాధవి, కళ, సంతోషి ఎన్నికయ్యారు.
- **కంటి వైద్యపరీక్షలు -** పొతంగల్, అక్టోబర్ 17: బోధన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో హంగర్గాలో గురువారం కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఆప్తాల్మిక్ అసిస్టెంట్ సతీశ్ వైద్య పరీక్షలు చేశారు. సూపర్‌వైజర్ హనుమంతరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.
- **ముగిసిన జిల్లాస్థాయి ఖోఖో ఛాంపియన్‌షిప్ పోటీలు-** కంఠేశ్వర్, అక్టోబర్ 17: నందిపేట్ మండలం గీతా కాన్వెంట్ స్కూల్‌లో జిల్లా ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం 43వ జిల్లాస్థాయి జూనియర్ బాలబాలికల ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించారు. ఉమ్మడి జిల్లాల నుంచి 24 జట్లు పాల్గొన్నారని ఖోఖో అసోసియేషన్ కార్యదర్శి ఎండి.అతికుల్లా తెలిపారు. గెలుపొందిన క్రీడాకారులకు బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఖోఖో అసోసియేషన్ చైర్మన్ బిల్లా అనిల్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.
- **ధ్యానంతోనే ముక్తి -** సుభాష్‌నగర్, అక్టోబర్ 17: ధ్యానంతోనే ముక్తి కలుగుతుందని వక్తలు అన్నారు. గురువారం నాగారం సద్గురు పూలాజీ బాబా సిద్ధేశ్వర సంస్థాన్ ఆధ్వర్యంలో ధ్యాన కేంద్రం 19వ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాట్నాపూర్ సిద్ధేశ్వర సంస్థాన్ అధ్యక్షుడు ఇంగ్లే కేశవ్ హాజరై ప్రసంగం చేశారు.
- **దోమల నివారణ చర్యలు -** డిచ్‌పల్లి, అక్టోబర్ 17: నడ్పల్లిలో దోమలు, దోమ లార్వాను నాశనం చేయడానికి మందులు స్ప్రే చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఈవో శంకర, ఆరోగ్య కార్యకర్త సుజాత, ఎంఎల్‌హెచ్‌పీ రేణుక, గ్రామకార్యదర్శి కిషన్‌రావు పాల్గొన్నారు.
- **నేడు రైతు సదస్సు -**సారంగాపూర్, సెప్టెంబర్ 17: వ్యవసాయ అనుబంధ రంగాలు, వాటి అభివృద్ధి అనే అంశంపై ఏఐకేఎంఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నీలం రాంచంద్రయ్య భవన్‌లో శుక్రవారం రైతు సదస్సు నిర్వహించనున్నట్లు ఆసంఘం జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఎన్ఆర్ భవన్‌లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సమావేశంలో ఏఐకేఎంఎస్ నాయకులు దేశెట్టి సాయిరెడ్డి, ఎర్రన్న, కృష్ణాగౌడ్, సాయిలు, చిన్నయ్య పాల్గొన్నారు.
- **21న ధ్రువీకరణ పత్రాల పరిశీలన -** ఖలీల్‌వాడి అక్టోబర్ 17: జిల్లాలోని డైట్ కళాశాలల ప్రవేశ పరీక్ష 2024లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు డైట్ కోర్సుల్లో ప్రవేశం పొందేందుకు ఈనెల 21న సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు రావాలని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. సర్టిఫికేట్ వెరిఫికేషన్ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు ఈనెల 23 నుంచి 26 వరకు వెబ్ ఆప్షన్ ఎంపిక ఉంటుందని తెలిపారు.
- **నేడు అన్నపూర్ణ మందిరం ప్రారంభోత్సవం -** సుభాష్‌నగర్, అక్టోబర్17: అవధూత దత్తపీఠాధిపతి గణపతి సచ్చిదానంద స్వామి శుక్రవారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని గంగాస్థాన్ ఫేస్ –2 ఉత్తర తిరుపతి క్షేత్రంలో పలు ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారని గణపతి సచ్చిదానంద ఆశ్రమం ట్రస్టీ సంపత్ గురువారం ప్రకటనలో తెలిపారు. విజయవంతం చేయాలని కోరారు.

కార్మికోద్యమ నిర్మాణం కోసమే విలీనం

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు, కార్మికులు

ఖలీల్‌వాడి/సిరికొండ/రెంజల్, అక్టోబర్ 17: ఐఎఫ్‌టీయూను టీయూసీఐలో విలీనం చేస్తున్న సందర్భంగా ఈనెల 20న హైదరాబాద్ నిర్వహించనున్న సభను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ కోరారు. సభ పోస్టర్లను మున్సిపల్ సర్కిల్ కార్యాలయం వద్ద గురువారం ఆవిష్కరించారు. విలీన సభను విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి రమేశ్ అన్నారు. సిరికొండ మండల కేంద్రంలో విలీన సభ పోస్టర్లను ఆవిష్కరించారు.రెంజల్ మండలంలోని బోర్గాం గ్రామంలో విలీన సభ పోస్టర్లను ఆవిష్కరించినట్లు నాయకుడు పార్వతి రాజేశ్వర్ తెలిపారు.

అధ్యాపకులకు ఉద్యోగోన్నతులు కల్పించాలి

డిచ్‌పల్లి, అక్టోబర్ 17: టీయూలో 2014లో నియమితులైన అధ్యాపకులకు రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం ఉద్యోగోన్నతులు కల్పించాలని కోరుతూ విశ్వవిద్యాలయ పరిపాలన భవనం ఎదుట టీయూ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సిబ్బంది గురువారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఆసంఘం అధ్యక్షుడు డాక్టర్ ఎ.పున్నయ్య, కోశాధికారి ఎ.నాగరాజు మాట్లాడుతూ హైకోర్టు ఉత్తర్వులను అమలు చేయడంతో విశ్వవిద్యాలయ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నందున నిరసన తెలియజేస్తున్నామన్నారు. అనంతరం రిజిస్ట్రార్ ఆచార్య ఎం.యాదగిరికి వినతిపత్రాన్ని అందించారు. కార్యక్రమంలో టీయూ టీచర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు డాక్టర్ మావురపు సత్యనారాయణరెడ్డి, డాక్టర్ రాజేశ్వకరి, కార్యదర్శులు బాలకిషన్, నీలిమా, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

హుమ్నాపూర్‌లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు

రుద్రూర్/పోతంగల్(కోటగిరి), అక్టోబర్ 17: వర్ని మండలం హుమ్నాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు, ఏఎంసీ చైర్మన్ సురేశ్ బాబా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. విండో చైర్మన్ కరుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కోటగిరి మండలంలోని సహకార సంఘంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ గంగాధర్ ప్రారంభించారు. కార్యక్రమంలో సహకార సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

తొమ్మిది మంది పేకాటరాయుళ్లపై కేసు

ధర్పల్లి, అక్టోబర్ 17 : మండల కేంద్రం శివారులో పేకాడుతున్న 9 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు. గురువారం సాయంత్రం పేకాడుతున్నారన్న సమాచారం మేరకు పోలీసు సిబ్బందితో దాడి చేసి వారి వద్ద నుంచి తొమ్మిది సెల్‌ఫోన్లు, రూ.17,040 నగదు, ఆరు బైక్‌లను స్వాధీనపర్చుకున్నట్లు తెలిపారు. పేకాడుతున్న తొమ్మిది మందిని పీఎస్‌కు తరలించి కేసు నమోదు చేశామన్నారు.

అటవీ అధికారుల దౌర్జన్యాన్ని అరికట్టాలి

ధర్పల్లి, అక్టోబర్ 17: మండలంలోని ప్రాజెక్టు రామడుగు గ్రామంలో పట్టాదారులకు కేటాయించిన భూముల విషయంలో అటవీ అధికారుల దౌర్జన్యాన్ని అరికట్టాలని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర నాయకులు పి.రామకృష్ణ డిమాండ్ చేశారు. గురువారం సీపీఐఎంఎల్ నాయకులు, లబ్ధిదారులు, రైతులతో కలిసి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహసీల్దార్ మాలతికి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో సీపీఐఎంఎల్ నాయకులు ఆర్.రమేశ్, దామోదర్, పట్టాదారులు అనిల్, రవి, లక్ష్మి, రాజన్న పాల్గొన్నారు.

నీటి సరఫరాలో అంతరాయం ఉండొద్దు

జక్రాన్‌పల్లి, అక్టోబర్ 17: మండలంలోని అన్ని గ్రామాలకు అంతరాయం లేకుండా తాగునీరు అందేలా చూడాలని మిషన్ భగీరథ చీఫ్ ఇంజినీర్ రామచంద్రనాయక్ సూచించారు. మండలంలోని అర్గుల్ శివారులోని మిషన్ భగీరథ వాటర్ గ్రిడ్ ప్లాంట్‌లో తాగునీటి సరఫరా సహాయకులకు గురువారం మూడో రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. లీకేజీలుంటే తక్షణమే సరి చేయాలన్నారు. కార్యక్రమంలో డీఈలు శివకుమార్, గంగారాం, ఏఈలు మోహన్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, చైన్‌మెన్లు రోడ్డ సాయన్న, మధు, గోపి, మారుతి, రాజు, 21 గ్రామాల వాటర్‌మెన్లు, సహాయకులు పాల్గొన్నారు.

సీపీఎం ఏరియా కార్యదర్శిగా నన్నేసాబ్

రుద్రూర్, అక్టోబర్ 17: మండల కేంద్రంలోని పద్మశాలీ ఫంక్షన్ హాల్‌లో గురువారం సీపీఎం ఏరియా 2వ మహాసభ నిర్వహించారు. పార్టీ సభ్యుడు నన్నేసాబ్‌ను ఏరియా కార్యదర్శిగా ఎన్నుకున్నట్లు పార్టీ జిల్లా కార్యదర్శి రమేశ్ బాబు తెలిపారు. కమిటీ సభ్యులుగా లక్ష్మణ్ రుద్రూర్, సాయిబాబు వర్ని, గంగాధర్ మోస్రా, రాములు పొతంగల్, లక్ష్మణ్ కోటగిరి, సాయిబాబా చందూర్ ఎన్నికయ్యారు.

21 నుంచి పోలీసు సంస్మరణ వారోత్సవాలు

వినాయక్‌నగర్, అక్టోబర్17: ఈ నెల 21 నుంచి 31 వరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు సంస్మరణ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు. నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ల పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. విద్యార్థులకు వ్యాస రచన పోటీలు, అమరులైన సిబ్బంది కుటుంబాల సాదక బాధకాలు తెలుసుకోవడం కోసం కౌన్సెలింగ్, రక్తదాన శిబిరం తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 21న ద్విచక్ర వాహనాలు, క్యాండిల్ ర్యాలీలు అన్ని పోలీస్ స్టేషన్ల సిబ్బంది నిర్వహించాలని సీపీ ఆదేశించారు.

PUBLIC NOTICE

Know all persons by this publication that my client Smt.Bandari Saritha W/o. Bandari Gangadas, R/o. H.No. 5-71/3, Nyavanandi (V) of Sirikonda Mandal, Dist. Nizamabad has lost her link document of the RCC roofed House with open place bearing Municipal No.10-10-114 total area 126.77 Sq.Yards or 105.99 Sq.Mts, Rcc roofed Plinth area is 590.00 Sq.fts situated at Indrapoor, Nizamabad bearing document No.5246 of 2007 Dt. 26-05-2007 of Joint Sub Registrar, Nizamabad and the same was informed to the concerned Police Town-V, Nizamabad and after enquiry the police has given certificate No. 15201608241 225194263 Dt.16-08-2024 stating that the said document not traced.

Any body found the said original link document may return to the undersigned within (5) Five days. If any person mishandled by using the said document for any other purpose they are doing at their own risk and they liable for Civil and Criminal legal action to be taken by my client.

Date:18-10-2024, Nizamabad
Sd/- M.B.SANTOSHNAAG, Advocate,
Nizamabad, Cell: 8074617502

సబ్ జూనియర్ సాఫ్ట్‌బాల్ బాలుర జిల్లా జట్టు ఎంపిక

కంఠేశ్వర్, అక్టోబర్ 17: ఆర్మూర్ బాలుర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల క్రీడా మైదానంలో గురువారం జిల్లా సబ్‌జూనియర్ సాఫ్ట్‌బాల్ జట్టుకు 30 మంది ప్రాబబుల్‌ను ఎంపికచేశారు. ఎంపికైన క్రీడాకారులకు శిక్షణ ఇచ్చి ఫైనల్ జట్టును ఈనెల చివరి వారంలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు పంపనున్నట్లు సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ జిలా అధ్యక్షుడు వి.ప్రభాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మార్కంటి గంగామోహన్ తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ వైస్‌ప్రిన్సిపాల్ సాయన్న, సీనియర్ ఉపాధ్యాయుడు గంగాధర్, అకాడమీ కోచ్ నరేశ్, వ్యాయామ ఉపాధ్యాయులు జ్ఞానేశ్వర్, సంతోష్, రాజేందర్ పాల్గొన్నారు.

NOTICE
IN THE COURT OF HON'BLE SENIOR CIVIL JUDGE AT BODHAN
S.O.P.NO. 03 OF 2024

Between:-
Mumtaz Begum and Others ...Petitioners
AND
Manager, SBI, Bodhan Branch and Others ... Respondents
To
Whomsoever it may concern
Sir / Madam,
Whereas the above named petitioners have filed petition vide SOP. No. 3/2024 on the file of Hon'ble Senior Civil Judge, Bodhan for issuance of succession certificate on the death of Razia Begum, who died on 29.10.2018 leaving behind the petitioners as her legal heirs and successors. This notice is hereby issued in general regarding the institution of the above petition. If any person/ Public have any objection / claim to obtain succession certificate by the petitioners as legal heirs and successors of Razia Begum, then they may appear and file the objections/ claims before the Hon'ble Senior Civil Judge, Bodhan on **18.11.2024** at 10.30 A.M. either in person or through pleader before the Court on the said date and time, failing which the suit will be decided in accordance with law.
Date: 16-10-2024.
// BY ORDER OF THE COURT //
Sd/- MOHD.MAHEMOOD, Advocate
Rakasipet, Bodhan, Cell:95420 91521

జీవాలన్నింటికీ టీకాలు వేయాలి

కమలాపూర్‌లో పశువులకు టీకాలు వేస్తున్న వైద్యాధికారి నరేందర్

జక్రాన్‌పల్లి, అక్టోబర్ 17: జీవాలన్నింటికీ గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయాలని జిల్లా పశు వైద్యాధి కారి జగన్నాథచారి పశు వైద్య సిబ్బందికి సూచించారు. మండలంలోని చింతలూర్ గ్రామంలో నిర్వహిస్తున్న టీకాల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన గురువారం పరిశీలించారు. చింతలూర్‌లో 369 గేదెలు, 77 ఆవులకు టీకాలు వేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జూనియర్ వెటర్నరీ అధికారిణి శశిరేఖ, సిబ్బంది అనిల్, రాజ్‌కు మార్, పద్మారావు, గ్రామకమిటీ సభ్యులు, పాడి రైతులు పాల్గొన్నారు.

674 పశువులకు టీకాలు..

నవీపేట, అక్టోబర్ 17: మండలంలోని కమలాపూర్, మహంతం గ్రామాల్లో గురువారం 674 పశువులకు గా లికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు నవీపేట పశువైద్యాధికారి నరేందర్ తెలిపారు. మండలంలోని పలు గ్రామాల్లో పశువులకు గాలికుంటు వ్యాధిని వారణ కార్యక్రమం కొనసాగుతున్నదని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్య క్రమంలో పశు సంవర్ధక సిబ్బంది, రైతులు ఉన్నారు.

బాల్కొండ ఉమ్మడి మండలంలో..

బాల్కొండ, అక్టోబర్ 17 : బాల్కొండ, మెండోరా, ముప్కాల్ ఉమ్మడి మండలాల్లో గురువారం ఉచిత గా లికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహిం చినట్లు వైద్యుడు గౌతంరాజు తెలిపారు. బాల్కొండ మండల కేంద్రంలోని పోచమ్మగల్లీలో 268 పశువులకు టీకాలు వేశామన్నారు. కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది ప్రణీత్, మల్లేశ్, బషీర్ పాల్గొన్నారు. ఈ నెల 18న ముప్కాల్‌లో టీకాలు వేస్తామని పేర్కొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి..

ఆర్మూర్‌టౌన్, అక్టోబర్ 17 : పట్టణంలోని కోటార్మూర్ లో గురువారం గేదె జాతి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేశామని మండల పశు వైద్యాధికారి లక్కం ప్రభాకర్ తెలిపారు. ఒక్క టీకా వేయడం వల్ల పశువు ఆరు నెలల పాటు ఆరోగ్యంగా ఉంటుదన్నారు. భారతదేశాన్ని గాలికుంటు వ్యాధి రహి త దేశంగా తయారు చేయడానికి మనం దరం కృషి చేద్దామని ఆయన సూచించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

- పుట్టినరోజు వేడుకలకు వెళ్లి.. అనంతలోకాలకు

దిబ్బ అనిల్ (ఫైల్)

మోర్తాడ్, అక్టోబర్ 17 : కమ్మర్‌పల్లి శివారులో విద్యాసాయి స్కూల్ సమీపంలో బుధవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏర్గట్ల మండలం తాళ్లరాంపూర్ గ్రామానికి చెందిన దిబ్బఅనిల్ (20) మృతి చెందాడు. గ్రామస్తులు తెలిపిన ప్రకారం.. అనిల్, కనుగుర్తిశివరాజ్ ఇద్దరూ కలిసి తాళ్లరాంపూర్ నుంచి కోనాసముందర్ గ్రామానికి బైక్‌పై మిత్రుడి పుట్టినరోజు వేడుకలకు వెళ్లారు. అర్ధరాత్రి తిరిగి వస్తున్న సమయంలో బైక్ అదుపుతప్పి పక్కన ఉన్న తోటలోకి వెళ్లింది. దీంతో అనిల్ తలకు తీవ్ర గాయాలవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. బైక్‌పై నుంచి ఎగిరి దూరంగా పడ్డ శివరాజు కూడా గాయపడ్డాడు. తెల్లవారుజామున మెళకువ రావడంతో శివరాజు ఇంటికి వెళ్లాడు. గాయాలైన శివరాజును నిజామాబాద్ దావాఖానకు చికిత్స నిమిత్తం తరలించారు. దిబ్బ రత్నయ్యకు ఒక్కగానొక్క కొడుకు అనిల్ ప్రమాదంలో మృతి చెందడంతో కుటుంబీకులు కన్నీరుమున్నీరవుతున్నారు. అనిల్ పెదనాన్న దిబ్బ గంగాధర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కమ్మర్‌పల్లి ఏఎస్సై నరేందర్ తెలిపారు.

ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

భీమ్‌గల్, అక్టోబర్ 17 : పట్టణానికి చెందిన దడివే రాజేందర్ (59) అనే వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య శోభ తెలిపిన వివరాల ప్రకారం.. రాజేందర్ మద్యానికి బానిసయ్యాడు. ఈ నెల 16న మధ్యాహ్నం మద్యం తాగి ఇంటికి రాగా భార్యతో గొడవ జరిగింది. దీంతో మనస్తాపానికి గురైన రాజేందర్ పట్టణ శివారులోని అడ్డగుట్ట పరిసర ప్రాంతంలో చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కాగా మృతుడి భార్య ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మహిళ అదృశ్యం

మోర్తాడ్, అక్టోబర్ 17 : దొన్కల్ గ్రామానికి చెందిన దసడే సంధ్య (34) అనే మహిళ బుధవారం నుంచి కనబడడం లేదని ఆమె భర్త దసడే ఉత్తమ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు. వీరు నాందేడ్ జిల్లా నుంచి వచ్చి కూలీ పనుల కోసం దొన్కల్ గ్రామంలో నివాసం ఉంటున్నారని, ఎవరికైనా ఆచూకీ తెలిస్తే మోర్తాడ్ పోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని కోరారు.

గ్రామ కమిటీ ఎన్నిక

ఆర్మూర్‌టౌన్, అక్టోబర్ 17 : మండలంలోని హరిపూర్ గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీని ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా లక్క పత్రి రాజేందర్, ఉపాధ్యక్షుడిగా జోరెగె ధర్మయ్యను ఎన్నుకున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ పార్టీ బలపర్చిన వారిని గెలిపించుకోవాలన్నారు.

ముప్కాల్‌లో స్పెషల్ డ్రైవ్

పత్రాలను పరిశీలిస్తున్న ఆర్టీవో వివేకానంద్‌రెడ్డి

ముప్కాల్, అక్టోబర్ 17 : మండల కేంద్రంలో గురువారం సాయంత్రం ట్రాఫిక్ పోలీసులు ఆకస్మికంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఆర్టీవో వివేకానంద్‌రెడ్డి, ట్రాఫిక్ సీఐ రమేశ్, ముప్కాల్ ఎస్సై రజనీకాంత్ సంయుక్తంగా డ్రైవ్ చే పట్టారు. మండల కేంద్రంలో ని గాంధీ విగ్రహం వద్ద చేపట్టిన డ్రైవ్‌లో నంబర్ ప్లేట్ లే ని 14 వాహనాలు, హెల్మెట్ లేకుండా 15 మంది చోదకులను అదుపులోకి తీసుకున్నట్లు పేర్కొన్నారు.

నూతన ఉపాధ్యాయులకు సన్మానం

ఉపాధ్యాయులను సన్మానిస్తున్న హున్సా గ్రామస్తులు

బోధన్ రూరల్, అక్టోబర్ 17: సాలూరా మండలంలోని హున్సా ప్రభుత్వ పాఠశాలలో గురువారం పలువురు ఉపాధ్యాయులను గ్రామస్తులు సన్మానించారు. ఇటీవల నూతనంగా ఉపాధ్యాయులుగా ఎంపికై గ్రామ పాఠశాలకు వచ్చిన ఇరువురు ఉపాధ్యాయులతో పాటు, ఇక్కడ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తూ పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడిగా నియామకమైన గోవర్ధన్‌ను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బోధన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చీల శంకర్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

ఎస్సారెస్పీకి పెరిగిన వరద ఉధృతి

మోర్తాడ్, అక్టోబర్ 17 : శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌లోకి గురువారం వరద ఉధృతి పెరిగింది. దీంతో ప్రాజెక్ట్ మూడు గేట్లు ఎత్తి మిగులు జలాలను గోదావరిలోకి వదులుతున్నారు. గురువారం ప్రాజెక్ట్‌లోకి 18,826 క్యూసెక్కుల వరద వచ్చింది. ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 1091అడుగులు(80.5టీఎంసీలు) కాగా, ప్రస్తుతం 1091అడుగుల(80.501టీఎంసీలు) నీటి నిల్వ ఉన్నది. ప్రాజెక్ట్ మూడు గేట్లు ఎత్తి 9,372 క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి వదులుతుండగా, కాకతీయ కాల్వకు 5,800, ఎస్కేప్‌గేట్ల ద్వారా 2,200, లక్ష్మీకాల్వకు 150, మిషన్ భగీరథకు